**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది: 19.03.2026** **సమయం : 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్ర శాసనసభలో 2026-27 సంవత్సరానికి రేపు బడ్జెట్ ప్రవేశపెడతారు.
2. రాష్ట్ర పురోగతి రైతు సంక్షేమంపై ఆధారపడి ఉందని, వారి శ్రేయస్సు కోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.
3. టోల్ నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం టోల్ వసూల్ చట్టాన్ని సవరించింది.
4. రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో వచ్చే 2 రోజుల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురవ వచ్చని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

.......................................................................

**బడ్జెట్-సమావేశం**

2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రాష్ట్ర వార్షిక బడ్జెట్ ను రేపు ప్రవేశపెడతారు. అంతకుముందు బడ్జెట్ ను ఆమోదించేందుకు మంత్రివర్గం సమావేశమవుతుంది. శాసనసభలో ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, శాసనమండలిలో మంత్రి డి.శ్రీధర్ బాబు బడ్జెట్ ప్రవేశపెడతారు. ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఈనెల 25 నుంచి 30వ తేదీ వరకు శాసనసభ్యులు, శాసనమండల సభ్యులకు క్రీడాపోటీలు జరుగుతాయి.

ముఖ్యమంత్రి, మంత్రులు కూడా ఈ పోటీల్లో పాల్గొంటారు.ప్రతి రోజు 3 గంటల పాటు ఈ పోటీలు ఉంటాయి.

**.........డెస్క్**

**రేవంత్ రెడ్డి – ఉగాది వేడుకలు**

రాష్ట్రం పురోగతి రైతు సంక్షేమంపై ఆధారపడి ఉందని, రాష్ట్రంలోని రైతులను రాజును చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో 70 శాతం మంది వ్యవసాయం పై ఆధారపడి ఉన్నారని, వారు ఆత్మగౌరవంతో బతికేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ రోజు నిర్వహించిన ఉగాది వేడుకలను ఆయన ప్రారంభించారు. ఇప్పటికే రుణమాఫీ ద్వారా రైతులకు ఊరటనిచ్చామని, రైతు భరోసా కింద 18 వేల కోట్లు అందించామని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ నెల 22వ తేద నుంచి మరో విడత రైతు భరోసా నిధుల విడుదల చేస్తామని ప్రకటించారు ఈ నూతన సంవత్సరాన్ని రైతు నామ సంవత్సరంగా ముఖ్యమంత్రి ప్రకటించారు

సౌండ్ బైట్ రేవంత్ రెడ్డి..........

పండితుడు బాచంపల్లి సంతోష్ కుమార్ పంచాంగ శ్రవణం వినిపించారు. ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్, జూపల్లి కృష్ణారావు , కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**........పిటిసి, హైదరాబాద్**

**యాడ్ - ఉగాది**

ఉగాది వేడుకలో భాగంగా ప్రభుత్వం వేద పండితులు, అర్చకులను సత్కరించింది. కామారెడ్డి జిల్లా భిక్కనూరు శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి క్షేత్రం అనువంశక అర్చకుడు కొడకండ్ల రామగిరి శర్మ సహా పలువురు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

......బికె

**గద్దర్ పురస్కారాలు**

హైదరాబాద్ మాదాపూర్ లోని హైటెక్స్ లో గద్దర్ చలనచిత్ర పురస్కార ప్రదానోత్సవం జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు.

**......పిటిసి, హైదరాబాద్**

**శ్రీరామనవమి – భద్రాది**

భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు ఈ సాయంత్రం ప్రారంభం అయ్యాయి. వచ్చే నెల 2వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 27వ తేదీన స్వామి వారి కళ్యాణం, ఆ మరునాడు పట్టాభిషేక మహోత్సవం నిర్వహిస్తారు. కళ్యాణం నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పిస్తారు. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, స్వామి వారి పట్టాభిషేక ఉత్సవంలో పాల్గొంటారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రిని శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానిస్తు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఈ రోజు ఆహ్వాన పత్రిక అందజేశారు.

.......డెస్క్, పిటిసి, భద్రాచలం

**రంజాన్**

రంజాన్ (ఈదుల్ ఫితర్) పండుగను ఎల్లుండి జరుపుకుంటారు. ముప్పయ్ రోజుల ఉపవాస దీక్ష రేపటితో ముగియనుండగా, దుబాయ్, బహ్రెయిన్ లో రేపు రంజాన్ ను జరుపుకుంటారు. కాగా, రేపు ఐచ్ఛిక సెలవు ప్రకటిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు.జమతుల్ విదాను పురస్కరించుకొని రాష్ట్ర వక్ఫ్ బోర్డు సీఈవో వినతి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

**...... డెస్క్**

**సీఎస్...పొడిగింపు**

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం మరోసారి పొడిగించింది. ఇప్పటికే రెండుసార్లు పదవీ కాలం పొడిగింపులో ఉన్న ఆయన ఈ నెల 31 పదవీ విరమణ చేయవలసి ఉంది. తాజా నిర్ణయం ప్రకారం జూన్ నెలాఖరు వరకు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు.

.........డెస్క్

**టోల్ నిబంధనలు**

జాతీయ రహదారులపై టోల్ నిబంధనల అమలు డిజిటల్ పర్యవేక్షణను పటిష్టపరిచేందుకు జాతీయ రహదారుల రుసుంల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం సవరించింది. టోల్ రుసుం వసూలు కోసం క్రమబద్ధమైన యంత్రాగాన్ని ఏర్పాటు చేసినట్టు కేంద్ర రహదారుల మంత్రిత్వ శాఖ తెలిపింది. కొత్త నిబంధనల ప్రకారం టోల్ రుసుం చెల్లించని వాహన యజమానులకు ఎలక్ట్రానిక్ విధానంలో నోటీసులు జారీ చేస్తారు. వాహనాల ప్రయాణించిన తేదీ, చెల్లించవలసిన రుసుం, తదితర వివరాలను ఆ నోటీసులో పేర్కొంటారు.

.........ఎన్ ఎస్ డి

**బండి సంజయ్**

రాష్ట్ర శాసనసభలో వందేమాతరం గీతాలాపన కార్యక్రమాన్ని ఎంఐఎం సభ్యులు బహిష్కరించటం రాజ్యాంగాన్ని అవమానించటమేనని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ వ్యవహారం పై మౌనం వహిస్తోందని ఆయన ఈ రోజు హైదరాబాద్ లో అన్నారు. జాతీయ గీతానికి సభలో అవమానం జరుగుతున్నప్పటికినీ సభాపతి, ముఖ్యమంత్రి స్పందించకపోవటం శోచనీయమని ఆయన అన్నారు.

......డెస్క్

**కవిత**

'తెలంగాణ ప్రజా జాగృతి' పేరిట కల్వకుంట కవిత ఏర్పాటు చేయదలచిన రాజకీయ పార్టీ విషయంలో అవసరమైన ప్రక్రియను చేపట్టాలని ఢిల్లీ హైకోర్టు ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది.

..........డెస్క్

**కిసాన్ సమ్మాన్ – రాజన్న సిరిసిల్లా జిల్లా**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ఎరువులు, విత్తనాల కొనుగోలు సహా వ్యవసాయ అవసరాలకు ఉపకరిస్తుందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దీని పై రాజన్న సిరిసిల్లా జిల్లా, చందుర్తి మండలం, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పెరుక గంగారాజు ఆకాశవాణితో మాట్లాడుతూ....

**బైట్ ..........**

.....పిటిసి, రాజన్న సిరిసిల్లా

**వాతావరణం**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రాగల రెండు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. రాష్ట్రంలోని సుమారు 24 జిల్లాలకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్ష సూచనతో పాటు గంటకు 30-50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

.........పీఎన్

కాంగ్రెస్ కమిటీలు

రాష్ట్రంలో 13 జిల్లాలకు కాంగ్రెస్ పార్టీ కమిటీలను ప్రకటించింది. నిజామాబాద్, జగిత్యాల, నాగర్ కర్నూల్, వనపర్తి, కామారెడ్డి, మెదక్, పెద్దపల్లి, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, ఆసిఫాబాద్, ఖమ్మం, యాదాద్రి జిల్లాల కమిటీలను పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రకటించారు. ......డెస్క్